మంత్రులను కలసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : వెలగపూడి సచివాలయంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడుని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వేరువేరుగా మర్యాద పూర్వకంగా సోమవారం కలిసి పలు విషయాలుపై చర్చించారు.

సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి అదనపు తరగతి గదుల భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయమని ఐటీ, ఎలక్ట్రానిక్స్ విద్యా శాఖ మానవ వనరులు ఆర్టీసీ శాఖల మంత్రి నారా లోకేష్‌ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. సోమవారం ఉండవల్లి నారాలోకేష్ నివాసంలో ఎమ్మెల్యే కలిసి చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి మౌలిక వసతులు, అదనపు తరగతి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తారని తెలిపినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. కలెక్టర్‌తో సంప్రదించి భూమి సేకరిస్తామని మంత్రి లోకేష్‌కి వివరించినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు.

ఎంపీ టీటైమ్ ఉదయ్‌కు పవన్‌కళ్యాణ్ సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : గడచిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తరపున కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఉత్కంఠ పోరులో ఎన్నికైన కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ సోమవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్క రించారు.

గృహ నిర్మాణాలకు ముందుకు రండి
లబ్ధిదారులకు కమిషనర్ సూచన

విశాలాంధ్ర - కాకినాడ : కొమరగిరి లేఔట్‌లో స్థలాలు పొందిన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన తమ వాటా సొమ్మును త్వరగా సమకూర్చుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు కోరారు. కాకినాడలోని 4,5,6 డివిజన్ల గృహనిర్మాణ లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకునే అంశంపై సోమవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్‌వివి సత్యనారాయణ, ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లేబర్ ఏజెన్సీ ద్వారా గృహ నిర్మాణాలకు రూ.3 లక్షల నుంచి రూ.3.20 లక్షల వరకు ఖర్చు కాగలదని గతంలో అంచనా వేశారన్నారు. ఇందులో 1,80,000 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయని, మిగిలిన సొమ్మును లబ్ధిదారులు తమ వాటాగా సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు సొమ్ము సిద్ధం చేస్తే గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయవచ్చునన్నారు. 2025 మార్చి చివరి నాటికల్లా నిర్మాణాలు పూర్తి కాకపోతే కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథక నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుందని, అందువల్ల లబ్ధిదారులు త్వరగా తమ వాటా సొమ్మును సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇచ్చిన మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి ఎంపిక చేసుకోవచ్చని ఆయన సూచించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్‌వివి సత్యనారాయణ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాల వద్ద మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వమే కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులు ఉత్సాహంగా ముందుకు వస్తే సొంతింటి కల సహకారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో సుమారు 8900 ఇళ్లకు సంబంధించి గృహ నిర్మాణాలు మంజూరయ్యాయని, లబ్ధిదారులు ముందుకు వస్తే ఇవన్నీ త్వరలోనే పూర్తవుతాయన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ కే సత్యనారాయణ రెడ్డి, ఆయా డివిజన్లకు చెందిన స్పెషల్ ఆఫీసర్లు వర్మ, చక్రవర్తి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ధృవీకరణ పత్రాలు రీవెరిఫికేషన్ చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : దివ్యాంగుల జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌ను అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్ బాలయోగిలను సోమవారం కలిసి దివ్యాంగుల సమస్యలు, డిమాండ్లను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నకిలీ దివ్యాంగుల ధృవీకరణ పత్రాలను రీ వెరిఫికేషన్ చేయించి, నకిలీ దివ్యాంగులను గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, దివ్యాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టు తీయాలని అన్నారు. పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షలు, పెళ్లి కానుక ఇవ్వాలి. దివ్యంగుల కుటుంబంలో కరెంట్ ఎక్కువ వస్తే పెన్షన్ తీసేస్తున్నారు వారికి మరల పెన్షన్ పునరుద్ధరించాలి. మానసిక రుగ్మత ఉన్న వారికి మండలస్థాయి పీహెచ్సీలో సైకాలజిస్ట్ అందుబాటులో ఉండాలి. 104లో మానసిక రుగ్మత ఉన్నవారికి మందులు అందుబాటులో ఉంచాలి. చదువుకున్న దివ్యాంగులకు స్కిల్ ట్రైనింగ్ ఇప్పించాలి. దివ్యాంగులకు షూరిటీ లేకుండా రుణాలు ఇవ్వాలి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి ప్రభుత్వ స్కూళ్లలో స్పెషల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అయిన టీచర్ ఉండాలి. దివ్యాంగుల పెళ్లి చేసుకుంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుమాల నాగరాజు, జొన్నాద రాజు, రమణ, పతి నాగసూరిబాబు, కోటిపల్లి నాగేశ్వరరావు, పలివెల పుష్ప రావు, జొన్నాడ గణేష్, వర్షాల నరసింహామూర్తి పాల్గొన్నారు.

60 కేజీల గంజాయి స్వాధీనం
ఇద్దరు వ్యక్తులు అరెస్టు, ఒకరు పరారు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో మూడు లక్షల రూపాయల విలువ చేసే 60 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను, రెండు సెల్ ఫోన్లతో ప్రత్తిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పెద్దాపురం డీఎస్పి లతాకుమారి తెలిపారు. సోమవారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆమె మీడియాతో మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు ధర్మవరం గ్రామ శివారు తమ్మయ్య చెరువు, మామిడి తోట, రేకుల షెడ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు లక్షల విలువ చేసే 60 కేజీలు గంజాయితో ఇద్దరు వ్యక్తులు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, అలాగే మరొకరు పరారిలో ఉన్నట్లు తెలియ జేశారు. ముద్దాయిలు కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన కందా సూర్యనారాయణ, ధర్మవరం గ్రామానికి చెందిన వనం ఏసుబాబులను అదు పులోకి తీసుకున్నామని, అలాగే సింహాద్రిపురం గ్రామానికి చెందిన మొగలి మణి కంఠ పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుండి గం జాయి తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నట్లు తెలియజేశారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ శేఖర్‌బాబు, ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి బెల్ట్‌ను ఓడించండి
సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర- రాజమండ్రి : అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చల్లా శంకరావు ఎన్డీఏబెల్ట్ ను ఈ నెల 20న జరగనున్న రాజమండ్రి ఆర్యా పురం బ్యాంకు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు .కుంద్రపు రాంబాబు అధ్యక్షతన సోమవారం జట్ల సంఘం మేస్త్రీల సమావేశం జరిగింది . ముఖ్య అధితిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ చల్లా శంకరావు పాలన కాలంలో చట్ట వ్యతిరేకంగా సన్నిహితులకు పెద్ద మొత్తం లో లోన్లు ఇవ్వడం వలన బ్యాంకు నష్టాల బాట పట్టిందని అన్నారు. అందరిని కలుపుకుని రాజకీయాలు చేయకుండా అధికార రాజకీయ ఏకపక్షంగా చేయడం వల్ల చల్ల వైకిరితో బ్యాంకు తీవ్ర నష్టలోకి వెళ్లిందని అన్నారు. చల్లా శంకరావు తప్పుడు నిర్ణయాలు వల్ల సహకార చట్టం ప్రకారం సెక్షన్ 51ఎంక్వేరీలో దోషిగా తేలి పోయింది. అటువంటి చల్లాను బ్యాంకు మెంబర్స్ ఓడించాలని మధు పిలుపు నిచ్చారు. ఇప్పటివరకు అవినీతి మచ్చలేని నందెపు శ్రీనివాసరావు బెల్ట్‌ను గెలిపించాలని మధు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు, జట్ల సంగం ప్రధాన కార్యదర్శి సప్పరమణ, అధికారి బాడీ నల్లరామారావు, కాళ్ల అప్పలనాయుడు, పెంటు దేముడుబాబు, రెడ్డి వెంకటరావు, కక్కల దురా ప్రసాద్, రొక్కం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఎస్పీ సతీష్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - కాకినాడ : గుంటూరు జిల్లాకు బదిలీపై వెళుతున్న కాకినాడ జిల్లా ఎస్పీగా సతీష్‌కుమార్ జిల్లాలో పనిచేసిన 15 నెలలు స్వల్ప కాలమైనా పది కాలాల పాటు జిల్లా చరిత్రలో గుర్తుంచుకునే విధంగా అన్ని వర్గాల ప్రజలకు శాంతి భద్రతల పర్యవే క్షణలో అత్యంత చిత్త శుద్ధిగా విధి నిర్వహణ చేయించిన అత్యుత్తమ పోలీస్ అధికారిగా పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా స్వామ్యానికి ప్రతి బంధకం లేకుండా పరిరక్షించారన్నారు. గుంటూరు ఎస్పిగా బదిలీ పై వెళుతున్న సతీష్ కుమార్ భవిష్యత్తులో రాష్ట్రస్థాయిగా సేవ లందించే అధికారిగా ప్రమోషన్స్ అందుకోవాలని ఆకాంక్షించారు. ఎస్పి కార్యాలయంలో పౌరసంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు పూలమాలతో సత్కరించారు. నగర పౌరుల తరపున అభినందనగా లలితాదేవి చిత్రపటాన్ని అందించి రాష్ట్ర ప్రగతికి సతీష్ కుమార్ వంటి అత్యు త్తమ అధికారుల సేవలవసరమని శుభాకాంక్షలు తెలియజేశారు.

సకాలంలో అర్జీలను పరిష్కరించాలి
జిల్లా ఇన్‌చార్జ్ రెవెన్యూ అధికారి శ్రీరమణి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ త్రినాథ్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ఎస్వీవీ. సత్యనారాయణ, డీపీవో కె భారతి సౌజన్య, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, డీఎల్డీవో పి నారాయణమూర్తి తదితరులు వినతులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్య క్రమంలో రెవెన్యూ, పింఛన్ల, ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, ఆన్‌లైన్‌లో భూమి నమోదు అంశాలపై 470 అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన వినతలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి తీసుకున్న చర్యలను అప్డేట్ చేయాలని ఆమె సూచించారు. ఈ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక ఫోకస్
కలెక్టర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం/ఉప్పలగుప్తం : అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి గ్రామ స్థాయిలో వ్యక్తిగతంగా సామాజికంగా ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ డివిజన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లాలోని ఉప్పలగుప్తం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి జి కేసు వర్ధన్ రెడ్డిలు అర్జీ దారుల నుండి సుమారు 69 అర్జీలను స్వీకరించారు. వీటిలో భూ సమస్యలు 9, సామాజిక భద్రత పింఛన్ల సమస్యలు 6, ఆరోగ్య పరమైన సమస్యలపై ఆరు, సురక్షిత త్రాగునీటి సరఫరా సమస్యలపై ఆరు, రెవెన్యూ సమస్యలపై 13 అర్జీలు అందగా మిగిలినవి ఇతర సమస్యలుగా ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి నిబంధనలకు లోబడి పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. అందిన అర్జీలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి సకాలంలో నాణ్యమైన పరిష్కార మార్గాలు సంతృప్తికర స్థాయిలో అందించాలన్నారు. దీర్ఘకాలికంగా గ్రామాలలో ఉన్న సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కార మార్గాలు త్వరితగతిన చూపాలన్నారు. ప్రజా వినతుల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు ముందుకు సాగాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కెవి ప్రసాద్, మండల తహశీల్దార్ మల్లికార్జునరావు, డ్రైనేజీ విభాగం డివిజనల్ ఇంజనీర్ కిషోర్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఎం రాం బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రాజకుమార్, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ భరతలక్ష్మి, డివిజన్ స్థాయి మండల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ లాడ్స్ పై హరీష్ సమీక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ నివాసంలో జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధుల పై పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనుల పై ఇంజ నీర్స్‌తో సమీక్ష నిర్వహించారు. నిధులు పూర్తి స్థాయిలో ప్రజ లకు మౌలిక వసతులు కల్పించడానికి ఉపయోగపడాలని, పార్లమెంట్ సమావేశాలు అయిపోయి తిరిగి వచ్చే లోపు ప్రతిపాదనలు సిద్ధం చేయా లని ఆదేశించారు. ఈ సమావేశానికి ఇంజనీరింగ్ ఆఫీసర్ చంటిబాబు, డిఈఈ రాంబాబు, ఏఇలు చిన్నంరాజు, కొండలరావు, గంగాధర్, నరహరి హాజరయ్యారు.

స్త్రీ సంక్షేమం, బాలికా విద్యపై దృష్టి : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఇప్పటి నుంచి స్త్రీ సంక్షేమం, భద్రత, భరోసా, బాలిక విద్యాపై దృష్టి కేంద్రీకరించాలని, వర్చువల్ ద్వారా ఐసిడిఎస్ కేంద్రాల నిర్వహణా, పనితీరును ప్రత్యేక్షంగా పర్యవేక్షణ చేస్తానని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియచేశారు. కలెక్టరేట్‌లో స్త్రీ శిశు సంక్షేమశాఖ సిడిపివో లతో సోమవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా స్త్రీ శిశు సంక్షేమ, ఆరోగ్య పరంగా , బాలిక విద్యా, గర్భిణీలకి ఖచ్చితమైన ఆరోగ్య సంరక్షణ వంటి వాటిపై ప్రత్యక్ష పర్యవేక్షణ కలిగి ఉండాలి. బాలికల, స్త్రీల సంరక్షణ కోసం ఏ వారం - ఈ రోజూ ఏ కార్యక్రమం చేయాలో అవగాహన కలిగి ఉండాలన్నారు. బేటి పాడావో - బేటి బచావో య్యొక్క ముఖ్య ఉద్దేశ్యం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడమే అని స్పష్టం చేశారు. బాలిక సంరక్షణ విషయంలో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. ఓకే కుటుంబంలో రక్తహీనత, బలహీనత ఒక్కరికే రావడంలో గల కారణాలు పరిశోధన వాటికి పరి రక్షణ చర్యలు తీసుకోవలసి ఉంది. అందుకు అనుగుణంగా సప్లిమెంటరీ ఆహార పదార్థాలు అం దించడం ద్వారా అటువంటి పిల్లల్ని సంపూర్ణ ఆరోగ్యం చెయ్యడానికి సాధ్యం అవుతుందని ప్రశాంతి తెలియచేసారు. ప్రతి ఒక్కరికీ ఒకే రక మైన చికిత్స విధానం కాకుండా ఆయా స్త్రీల , పిల్లల ఆరోగ్య పరిస్థితి ని అంచనా వేసి తదుపరి పోషక ఆహారం అందించాల్సి ఉంటుందన్నారు. కేసు వారీగా అధ్యయనం చేయాల్సి ఉంటుంద న్నారు. ఇప్పటి వరకు ఉన్న ఆలోచన తీరును విడనాడాలి, సామాజిక బాధ్యత గా విద్యా, ఆరోగ్య, భద్రతా లక్ష్యంగా స్త్రీ శిశు సంరక్షణ కోసం పని చేయాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. ఆమేరకు ప్రచారం కల్పించేలా ప్రతీ సమావేశంలో బ్యానర్లు ప్రదర్శన చెయ్యడం, సామాజిక మాధ్యమాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలియ చేశారు. ఏ ఒక్క తల్లి బలహీనంగా ఉన్నా పిల్లలు కావాలని కోరుకొరు, ఆమేరకు తల్లుల్లో అవగాహన కల్పించ కలిగితే సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన పిల్లలు పుట్టే అవకాశం ఉందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో కలెక్టర్ గా నా ప్రాధాన్యతలో పిల్లల ఆరోగ్య సంరక్షణ , బాలిక విద్యా, బాల్య వివాహాల అరికట్టుట అన్నారు. క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల సందర్శనకు వస్తానని, ఆ సమయంలో ప్రీ స్కూల్ నిర్వహణా, హాజరు శాతం ప్రత్యక్షంగా పరిశీలన చేస్తానని కలెక్టర్ తెలిపారు. పోక్సోకు చెందిన 34 రిపోర్టు కాగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. మహిళా ప్రాంగణంలో శిక్షణా కార్యక్రమాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్‌పిడి కే. విజయ కుమారి, జిల్లా పిల్లల సంరక్షణా అధికారి రాజ్ కుమార్, సిడిపీవో పాల్గొన్నారు.

ఐదేళ్లుగా ఇదే తీరు.. పట్టించుకోండి సారూ..!

- ఇద్దరూ వేరు వేరు వర్గాలకు చెందిన 80 ఏళ్ల వృద్ధులు
- ఇరువురికి ఎలాంటి బంధుత్వం లేదు
- ఒకే రేషన్ కార్డు, ఒకటే పింఛన్
- వచ్చిన సొమ్ము సగం సగం
- ఆవేదన చెందుతున్న బాధితులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వారిద్దరూ వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన వారు. ఇరువురికి ఎటువంటి బంధుత్వం కూడా లేదు. ఒకరి కొకరు తెలియదు. వేరువేరుగా ఆధార్ కార్డులు మాత్రం ఉన్నాయి. కానీ ఇద్దరూ ఒకే రేషన్ కార్డు కలిగి ఉన్నారు. అందువలన ఐదేళ్లుగా ప్రభుత్వం ద్వారా అందుతున్న పెన్షన్ సగం సగం పంచుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఒక నెల ఒకరు రేషన్ తీసుకుంటే, మరుసటి నెల ఇంకొకరు తీసుకునే దుస్థితి ఏర్పడింది. అధికారుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా భారతదేశంలో ఏ ఒక్కరికి రాని కష్టం వీరిద్దరికి వచ్చి పడింది. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడలో నివాసముంటున్న వృద్ధురాలు కర్రీ బుచ్చియమ్మది శెట్టి బలిజ సామాజిక వర్గం, ఇదే గ్రామానికి చెందిన మరో వృద్ధురాలు చల్లా భారతమ్మది చేనేత వర్గం. గత ప్రభుత్వ హయాంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన వీరికి తీవ్ర అన్యాయం జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో వింత పరిస్థితి వింటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఐదేళ్ళుగా ఇదే పరిస్థితి నెల కొన్నా అధికారులు పట్టనట్లు వ్యవహారిస్తున్న తీరు అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. 80 ఏళ్ల పైబడిన ఆ ఇద్దరు వృద్ధులకు ఎవరికీ సమస్యలు చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఒకే రేషన్ కార్డుపై ఇద్దరికీ సరుకులు ఇస్తున్నారు. ఒకరికే పెన్షన్ ఇస్తున్నారు. ఇదేమిటి అని అధికారులను అడుగుతుంటే నోరు మెదపడం లేదు. ఒకే రేషన్ కార్డులో ఇద్దరిని నమోదు చేశారు. ప్రతి నెల ఇస్తున్న బియ్యం ఒకరి తర్వాత ఒకరు తీసుకుంటున్నారు. ఈనెల నేను తీసుకుంటే, మరుసటి నెల ఆమె తీసుకుంటున్నారని వృద్ధులు తెలిపారు. వచ్చిన పింఛను డబ్బులు సగం సగం పంచుకుంటున్నామని చెప్పారు. మాకు పిల్లలు ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ వాపోతున్నారు. ప్రస్తుతం లేవలేని స్థితిలో ఉన్నా, గతంలో కార్యాలయాల్లో అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయాం, ఇద్దరిలో ఒకరు చనిపోతే మరొకరికి వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారని బదులిచ్చారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కలుగజేసుకుని తమ సమస్యకు పరిష్కారం చూపాలని ఆవృద్ధులు వేడుకుంటున్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మహిళా సాధికారతే మిషన్ శక్తి ముఖ్య ఉద్దేశం : సీడీపీవో పూర్ణిమ

విశాలాంధ్ర - జగ్గంపేట : మహిళల స్థితి గతులను బలోపేతం చేసేందుకే మిషన్ శక్తి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించామని ఐసిడిఎస్ జగ్గంపేట ప్రాజెక్ట్ అధికారి పూర్ణిమ అన్నారు. మహిళలు, బాలికలు రక్షణపై 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలంలోని రాజపూడి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం మిషిన్ శక్తీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే బాలికను రక్షిద్దాం, బాలికను చదివిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అమె మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రత, సాధికారత మిషన్ శక్తి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా, శక్తివంతులుగా తయారయ్యే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, 18 సంవత్సరాలు నిండే వరకు ఆడపిల్లలకు పెళ్లి చేయకూడదన్నారు. టెన్త్ పూర్తవ్వగానే మీకు మీ తల్లితండ్రులు వివాహాలు చేయాలని ప్రయత్నిస్తే వెంటనే పోలిసులకు కానీ, 100కు కానీ కాల్ చేసి సమాచారం ఇవ్వాలని బాలికలకు అమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ దుర్గా రాణి, సూపర్ వైజర్ అమ్మాజీ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామ సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి, టిడిపి నాయకులు రేఖా బలిరాజు, తదితర నాయకులు ఉప్పలపాటి బుల్లబ్బు, ముమ్మన దుర్గ, నంగన శ్రీను, బత్తుల మరిడియ్య, తిరువీధుల పరమటయ్య, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు విద్యా ప్రమాణాలు పెంపొందిస్తున్నాయని దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావరు దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులకు పుస్తకాలు బూట్లు బట్టలు బెల్టులు కిట్లు అందజేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించటమేనా అన్నారు . పాఠశాలలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఎన్డీఏ ప్రభుత్వం మరింత కృషి చేయాలి అన్నారు. జడ్పిటిసి పొట్టి స్వర్ణలత , సీనియర్ తెలుగుదేశం నాయకుడు సుంకర దుర్గారావు , ఎంఈఓ తిరుమల దాసు ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు వివరాలను హెచ్ఎం బి శ్రీలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీర కుమారి జడ్పిటిసి పొట్టి స్వర్ణలత ఎంఈఓ లు తిరుమల దాసు అప్పారావు తెలుగు దేశం నేతల గన్నమ నీ హరికృష్ణ ఉప్పులూరి రామారావు యాగంటి వెంకటేశ్వరరావుకే సరేంద్రజనసేన నేతలు సూరిశెట్టి బాలు కంబాల సత్తిబాబు జాజిమొగ్గల శ్రీనివాస పిడి నాగరాజు ఉపాధ్యా యులు హుస్సే శంకరుడు, మాధవరపు లక్ష్మీనారాయణ, విష్ణుభట్ల, రామారావు పాల్గొన్నారు

సబ్ కలెక్టర్ కార్యాలయానికి పది ఫిర్యాదులు

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యపరిష్కార వేదిక కార్యక్రమంలో పది ఫిర్యాదులు నమోదయ్యాయి. దొమ్మేరు గ్రామంలో సేకరించిన చెత్తను గ్రామ శివారు జాతీయ రహదారిపై వేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతుందని, కొవ్వడ కాలువ ముంపుతో దొమ్మేరు పంగిడి గ్రామాలలో వందల ఎకరాలు నీటమునిగాయని, ధర్మవరం గ్రామంలో డ్రైనేజీలు పూడికతో దుర్గంధం వెదజల్లుతుందని ఫిర్యాదులు నమోదయ్యాయి. వ్యక్తిగత సామాజిక సమస్యలపై వచ్చిన పలు ఫిర్యాదులను సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ స్వీకరించారు.

ఎఫ్‌సిఐ గోడౌన్ల పర్మిషన్ రద్దు చేయాలి
బియ్యం లోడు ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - రాజోలు : సోంపల్లి ఎఫ్‌సిఐ గోడన్‌కు తరలించే బియ్యం లోడు ట్రాక్టర్లు, లారీలను సోమవారం సోంపల్లి గ్రామస్తులు అడ్డుకు న్నారు. ఈసందర్భంగా పలు వురు గ్రామస్తులు మాట్లాడుతూ గోడౌన్‌కు వెళ్లే భారీవాహనాలు వల్ల సోంపల్లి శివాలయ వద్ద నుండి ఎఫ్‌సిఐ గిడ్డంగుల వరకు పెద్ద, పెద్ద గోతులు ఏర్పడ్డాయని , గోడౌన్ యజమానికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. గోతుల్లో బండరాళ్ళు వేసి రోలింగ్ చేయకుండా వదిలేశారని, ఈ బండరాళ్ళు కారణంగా ద్విచక్ర వాహనదారులు, బాటచారులు క్రింద పడిపోయి గాయాలపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజోలు వైస్ ఎంపీపీ పొలమూరి శ్యాంబాబు మాట్లాడుతూ గొడౌన్స్ యజమాని కేవలం తన పనికి ఆటంకం లేకుండా గోతుల్లో రాళ్లు వేసి తన పనికి ఆటంకం లేకుండా చేసుకున్నాడని, ప్రజల ఇబ్బందులు పట్టించుకోవడం లేదని అన్నారు. గిడ్డంగులకు వెళ్లే భారీ వాహనాలు, ట్రాక్టర్ల వల్ల రోడ్డు అధ్వాన్నంగా తయారయ్యిందని తక్షణమే ఎఫ్‌సిఐ గొడౌన్స్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టా మోహన్ దుర్గాప్రసాద్, సోంపల్లి కృష్ణ, స్థానిక నాయకులు కొంబత్తుల బాలయోగి, గెద్దం చిన్న, పొలమూరి శరత్‌బాబు, పోతుమూడి రవి, గుర్రం రఘు, కాండ్రేగుల శ్రీను, విప్పర్తినాని పాల్గొన్నారు.

పంతం నానాజీకి పవన్‌కళ్యాణ్ సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీని మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సత్కరించారు. 2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన జనసేన పార్టీ శాసన సభ్యులకు రాష్ట్ర అధిష్టానం ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీని దుస్సాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

కాజులూరు గ్రామ నివాసి అయిన **బోయిడి మణి, భర్త వెంకటేశ్వర్లు** అను నేను నా **పాస్‌పోర్ట్ నెం. K 9236605**ను జిరాక్స్ తీసుకొనుటకు సత్తెమ్మ చెట్టు నా తల్లిగారి ఇంటి దగ్గరనుండి కాత్రేనికోన సెంటర్‌కు వెళ్ళినప్పుడు మార్గమధ్యలో జారి పడిపోయినది. దొరికినవారు తెలియజేయ గలరు.

బోయిడి మణి, భర్త వెంకటేశ్వర్లు,
కాజులూరు, కాజులూరు మండలం,
సెల్ : 9951785696

పట్టణ తొలి మున్సిపల్ చైర్మన్, వైద్యులు వెంకట్రావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పట్టణ మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్, పేదల వైద్యుడు డాక్టర్ కోడె వెంకట్రావు 102 జయంతిని పాతూరు యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ కోడె వెంకట్రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాట్ల జగన్నాథరాజు ,సుంకర ధన బాబు, నీలం సురేష్,అర్జుల కిషోర్, చవ్వాకుల చింతన్న, శ్రీరాముల నాగేశ్వరరావు, గంధం విక్కి, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు అభినందనలు

విశాలాంధ్ర- పెంటపాడు : ఇటీవల వెలువరించిన ఏపీ పీజీ సెట్ తెలుగు విభాగంలో,పెంటపాడు మండలంలోని స్థానిక డి ఆర్ జి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు. సిహెచ్. దుర్గాభవాని(15)వ, డి.అలేఖ్య(58)వ, జే.పావని (291)వ,బి మహిమ శాంతి (301)వ, కే.సుమ (304)వ, ర్యాంక్‌లు రాష్ట్ర స్థాయిలో సాధించారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగాధి పతి డాక్టర్ శంకర్ గోపాల్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ టీఎస్ఎన్ ప్రసాద్ విచ్చేసి విద్యార్థినులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి,పట్టు దలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఉజ్వల భవిష్యత్తును సాధించ వచ్చునని అన్నారు. తెలుగు విభాగ అధిపతి డాక్టర్ శంకర్ గోపాల్ విద్యార్థినిలకు బహుమతులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మరో తెలుగు అధ్యాపకుడు పి.రామచంద్రుడు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిసారపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా మండ లంలో గంగవరం, రాజవరం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యల్.సుబ్ర మణ్యం మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ,లేనిచో అంటువ్యాధులు ప్రబలుతాయి అని వివరించారు. వర్షాకాలంలో అతిసార వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని, కాచి చల్లార్చిన మంచినీటిని లేక ,క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని,నిల్వ ఉన్న మాంసాహార పదార్థాలు తినరాదని ఆహార పదార్థాలు తాజాగా వండుకుని తీసుకోవాలని ,ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలని తెలిపారు. అతిసార వ్యాధి వల్ల ఒంట్లో ఉన్న ఖనిజ లవణాలు వాంతి రూపం లోను, విరోచనాల రూపంలో బయటకి పోయి శరీరం డీ హైడ్రషన్ కు గురవుతుందని, తక్షణమే ఓ ఆర్ ఎస్ ద్రావణ%శీ% తాగాలని తద్వారా ప్రాణ పాయం జరగదని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ ఎస్.కే. ఖాన్ భాషా , యమ్ .యల్ .హెచ్ పీలు యం. సంధ్య,బీ.శ్రీలక్ష్మి, ఆరోగ్య సహాయకులు వై.హరి బాబు,ఏయన్.యమ్ లు ఇ.క్రిష్ణకుమరి.యమ్.వెంకటకుమారి , జె.సుజాత ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నా రు.

కలెక్టర్‌ను కలిసిన బిజెపి శ్రేణులు

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ని బిజెపి శ్రేణులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, పార్లమెంట్ కన్వీనర్ పెరిచర్ల సుభాష్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అందరి సహకారం తీసుకుంటానన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కోమటి రవికుమార్,అల్లూరి సాయిదుర్గారాజు, నియోజకవర్గం కన్వీనర్ కాగిత సురేంద్ర, కూరెళ్ల నర్సింహా రావు, ఆకుల లీలాకృష్ణ, కోర రామూర్తి, అడబాల శివ, మల్లికార్జున రావు, వబలిశెట్టి ప్రసాద్ తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

యూత్ హాస్టల్స్ భీమవరంనకు ఉత్తమ యూనిట్ అవార్డు

విశాలాంధ్ర -భీమవరం: జాతీయ స్థాయిలో యూత్ హాస్టల్స్ ఉత్తమ యూనిట్ గా భీమవరం శాఖ ఎంపిక అవ్వడం పట్ల శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం వెంకట్రామ థియేటర్ కన్ఫరెన్స్ హాల్లో యూత్ హాస్టల్స్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మాట్లపూడి సత్యనారాయణను సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్య నారాయణ మాట్లాడుతూ అసోసి యేషన్ స్థాపించడం కాదని, దానిని అభివృద్ధి పథంలోకి తీసుకుని వెళ్ళినప్పుడే ఆ సంస్థల విలువలు పెరుగుతాయని అన్నారు. భీమవరంలో అనేక సంస్థల అసోసియేషన్లు దశాబ్ద కాలంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో యూత్ హాస్టల్స్ అసోసియేషన్ యువతలో స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఇటువంటి చైతన్యవంతమైన అసోసియేషన్లు ఉండటం వల్ల దేశం అభివృద్ధి పథంలోకి రావడానికి అవకాశం ఉందన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లా యూత్ హాస్టల్స్ యూనిట్ చురుగ్గా పని చేస్తుందని, ఈ యూనిట్ కు స్ఫూర్తినిస్తున్న డాక్టర్ వి.సోమరాజు, మట్లపూడి సత్యనారాయణ, చిలుకూరి నరసింహరాజు, నందమూరి రాజేష్ లు అభినందనీయులని అన్నారు. కార్యక్రమంలో యూత్ హాస్టల్స్ యూనిట్ సభ్యులు కర్రెడ్డి సత్యనారాయణ, సిహెచ్ గాంధీ, పేరిచర్ల లక్ష్మణ్ వర్మ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, నరహరిశెట్టి కృష్ణ, కొండ్రు శ్రీనివాస్, గోపిశెట్టి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ చైర్మన్‌గా పాలేశ్వరరావు

విశాలాంధ్ర-పాలకోడేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకోడేరు మండల నూతన చైర్మన్‌గా కోరుకొల్లుకు చెందిన సన్నిధి పాలేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈయన ఈ పదవి లో ఏడాది పాటు కొనసాగుతారు. కార్యదర్శి గా గోనెళ్ళ పురుషోత్తం , కోశాధికారిగా రత్నం ఎన్నిక య్యారు. సోమవారం పాలకోడేరు లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా క్లబ్ ప్రతినిధి పాపారావు నాయుడు పాల్గొన్నారు.ఈ కమిటీ వివిధ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు లాంటి సామాజిక సేవలు, పేద విద్యార్థులకు సహకారం అందిస్తారు. ఈ సందర్భంగా పాలేశ్వరరావు మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా షుగరు, బిపి, కళ్ళు సంబంధించిన వ్యాధులు, గుండె తదితర వ్యాధులకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేకచోట్ల రోగులకు సేవలు అందిన జరిగిందని తెలిపారు. ఇక నుంచి మరెన్నో సేవా కార్యక్రమం చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: కర్నూలులో జరిగిన 9వ సబ్ జూనియర్, జూనియర్స్, రాష్ట్ర స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో ఏలూరు జిల్లాతరఫున పాల్గొని బంగారు, రజిత,కాంస్య పతకాలు పొందిన స్విమ్మింగ్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెసి బి.లావణ్య వేణిలను మర్యాదపూర్వకంగా విజేతలు కలిసారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్‌లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి మరిన్ని పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి కూడా క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.క్రీడాకారుల వెంట డిఎస్ డిఓ బి. శ్రీనివాసరావు, జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ సెక్రటరీ ఐ. మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు.సబ్ జూనియర్ విభాగంలో డి. స్వామినాయుడు, స్విమ్మింగ్‌లో వివిధ విభాగాల్లో 5 బంగాలు పతకాలను గెలుచుకున్నారు. జూనియర్ విభాగంలో బి. ధనుష్ సాయి రెండు బంగారు పతకాలు గెలుచుకోగా, పి. రఘురాం రెండు కాంస్య పతకాలను, సబ్ జూనియర్ విభాగంలో యండి సిద్ర మూడు విభాగాల్లో వెండి పతకాలు, ఒక విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. సిహెచ్ పూర్ని జూనియర్ విభాగంలో 1500 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో వెండి పతకాన్ని జె. యశస్వినీ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ లో వెండి పతకాన్ని, పి. శ్రాగ్విత 100 మీటర్ల బటర్ ఫ్లై లో వెండి పతకాన్ని పొందారు.

పులపర్తిని సత్కరించిన జనసేనాని

విశాలాంధ్ర -భీమవరం: ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ను జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా నిలపాలని సూచించారు. భీమవరం కు శిరోభారంగా ఉన్న డంపింగ్ యార్డ్ పై దృష్టి సారించాలి దీనిపై ఇప్పటికే నిపుణులతో చర్చించామని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి కి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు.

అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సభ ఏలూరులో సత్రంపాడు లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ సభకు పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఎస్.మోహన్ అధ్యక్షత వహించగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకటేశ్వరరావు పిడిఎస్ఓ రాష్ట్ర కమిటీ ప్రచురించిన అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి స్టూడెంట్ ప్రత్యేక సంచికను సభికుల కరతాళధ్వనుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం నవ యువ సమాఖ్య (ఎన్.వై.ఎస్.) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బాషా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తూర్పుగోదావరి, విశాఖ జిల్లాలలోని మన్యం ప్రాంతంలో పర్యటించి బ్రిటీష్ వాడు గిరిజనులపై పెడుతున్న చిత్రహింసలను చూసి సహించలేక అక్కడి గిరిజన ప్రజలను చైతన్యపరిచి, ఐక్యం చేసి పోరాటాన్ని నడిపాడన్నారు. ఆయన చనిపోయి 100 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన ఆశయాలు నేటికి పరిపూర్తి కాలేదన్నారు. పిడిఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను మాట్లాడుతూ నేటికీ ఆదివాసి జనాభాలో 40శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని, అనేక గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు లేవని,గిరిజనుల అక్షరాస్యత 46% మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ పట్టణ నాయకులు ప్రశాంత్, సాగర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వాలపై అవగాహన

విశాలాంధ్ర - వేలేరుపాడు : జనసేన క్రియాశీలక సభ్యత్వాలపై ఆ పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలో అవగాహన సమా వేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవణ్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచనలతో జూలై 18 తేది నుండి 28 వరకు జనసేన సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. గత సభ్యత్వాల కంటే ఎక్కువ సంఖ్యలో నమోదు చేయాలని సూచించారు. జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు, గాయపడిన వారికి లక్ష రూపాయలు ఇచ్చి కుటుంబానికి అండగా ఉండటమే దిని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జనసేన ముఖ్య పాత్ర పోషించిందని అదే ఉత్సాహంతో సభ్యత్వాలు చేసే విధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల జనసేన నాయకులు మెచ్చినేని సంజయ్, కొవ్వల క్రాంతి కుమార్, దేవిరెడ్డి సుధాకర్, పొట్ల మోహన్, కుడియం భాను, బొడ్డుల శివరం, సవలం వంశీ,బంధం వీరాస్వామి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

విశాలాంధ్ర - పెంటపాడు: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓలు శ్రీనివాస్, టీవీ రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని దర్శిపర్రు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీపీ స్కూల్-1,ఎంపీపీ స్కూల్-2,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులచే, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వీ.ఎస్.మూర్తి ఆధ్వర్యంలో సోమవారం విద్యాప్రవేశం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ-1 శ్రీనివాస్, ఎంఈఓ-2 టీవీ.రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు, తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని,ప్రభుత్వం వారు ప్రభుత్వ పాఠశాల లలో చదివే విద్యార్థులకు అనేక వసతులను ఉచితంగా కల్పిస్తున్నాయ న్నారు. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, పీసీ కమిటీ చైర్మన్‌లు,డ్వాక్రా సంఘాలు,ఆశ వర్కర్లు,భవిష్యత్తును ఆలోచించి గ్రామంలోని ప్రతి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఈ ర్యాలీ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ, రమణ, డివి రామకృష్ణ, సిఆర్ఎంటి చిట్టెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



కేఎల్ రావు జయంతిలో మంత్రి నిమ్మల

విశాలాంధ్ర - పాలకొల్లు: భారతదేశాన్ని తీవ్ర దుర్భిక్షం, కరువు నుంచి రక్షించుకోవాలంటే, అది నదుల అనుసంధానం ద్వారానే సాధ్యమని, 50 సంవత్సరాల క్రితమే చెప్పిన ఇంజనీరింగ్ పితామహుడు కే.ఎల్ రావు తెలుగుజాతికే గర్వకారణమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం విజయ వాడలో దుర్గ ఘాట్ వద్ద పద్మభూషణ్ కేఎల్ రావు 122వ జయంతి ఉత్సవాలలో మంత్రి పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈవ్యాఖ్యలు చేశారు.

ముగిసిన బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-తణుకు: జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చిట్టూరి ఉషారాణి అన్నారు.ఎస్ కె ఎస్ డి మహిళా కళాశాలలో గల చిట్టూరి సుబ్బారావు సత్య ఉషారాణి ఇండోర్ స్టేడియంలో మూడు రోజులపాటు పశ్చిమగోదావరి జిల్లా బ్యాడ్మింటన్ షిప్ పోటీలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షురాలు చిట్టూరి సత్య ఉషారాణి ముఖ్య అతిథిగా మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్, జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ మెంటే వంశీకృష్ణ, ఏపీబీఏ మెంబర్, జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కంటిపూడి రాంబాబు, కళాశాల జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ యు. సుదర్శన్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం రత్నకుమారి, అసోసియేషన్ సభ్యులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ఎదుగుదలతో దేశప్రగతి

విశాలాంధ్ర-పాలకోడేరు: మహిళలు ఆర్థిక ఎదుగుదల వారి కుటుంబంతో పాటు, దేశ ప్రగతికి ప్రయోజనంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం పాలకోడేరు మండల సమైక్య భవన్ నందు 20 మండలాల సమైక్య అధ్యక్షులు, ఏపీఎంలు, డిపిఏంలుతో ఏర్పాటుచేసిన జిల్లా సమైక్య సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అల్పాదాయ వర్గాల మహిళలు తప్పకుండా గ్రూపులో చేరేందుకు అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూరు శాతం రుణాలు రికవరీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి మహిళ ఏదో ఒక కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయాన్ని చేయడం ద్వారా మేలైన పంటలను పండించి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. ప్రతి మండలంలో వనరులు ఆధారిత జీవనోపాధి కార్యక్రమాలలో సంఘాలు పాల్గొవాలని, కొబ్బరి అందుబాటులో ఉన్న చోట కొబ్బరి ఆధారిత కార్యక్రమాలు, మత్స్యకార ఏరియాలో మత్స అదారిత కార్యక్రమాలు, కూరగాయలు పెంపకం, నర్సరీల పెంపకం, మొదలగు జీవనోపాధి కార్యక్రమంలో మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనాలన్నారు. మహిళలు వారికి అందు బాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, సబ్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలన్నారు. యలమంచిలి, మొగల్తూరు, నరసాపురం, పెంటపాడు, తాడేపల్లిగూడెంలలో డైరీ యూనిట్స్ ను పెద్ద మొత్తంలో గ్రౌండ్ చెసి, పాల మార్కెటింగ్ ను పెంపొందించుకోవాలన్నారు. నరసాపురం, తణుకు పట్టణాల్లో లాభాల బాటలో కొనసాగుతున్న మహిళా మార్ట్ ల మాదిరిగా పాలకోడేరు, అత్తిలి, ఉండి లలో కూడా ఏర్పాటు చేచేందుకు ముందుకు రావాలని కోరారు. సర్సాపురం, మొగల్తూరు మండలాల్లోని మత్స్యకార మహిళ సభ్యులు పరిశుభ్రమైన వాతావరణంలో సోలార్ టెక్నాలజీ ద్వారా డ్రైఫిష్ ను తయారు చేసి ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ చేయాలని సూచించారు. మహిళలు, పిల్లలు ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనత వంటి విషయాలు పైన అవగాహన కల్గి ఉండాలని, బాల్య వివాహలు జరగకుండా తల్లి తండ్రులు కి అవగాహన కల్పించాలని తెలియచేసారు. బడి ఈడు పిల్లలు బడిలో మాత్రమే ఉండాలని, ఇందుకు తల్లిదండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రతి మండల సమైక్య పీ ఎం జి జి పి, ఎఫ్ఎంఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ తణుకులో ఏర్పాటుచేసిన అన్న సంజీవిని షాపు సుమారు రూ.5 లక్షల టర్నోవర్ తో నెలకు రూ.50 వేల నికర ఆదాయాన్ని సాధిస్తుందన్నారు.అత్తిలి మండలం మంచిలిలో మహిళా సమాఖ్య సభ్యులు పరిశుభ్రమైన వాతావరణంలో పూతరేకులు, సోంపాపిడి, చిక్కీలు తయారు చేసే మార్కెటింగ్ ద్వారా అధిక లాభాలు పొందుతున్నారన్నారు. సాంఘికంగా ఎదిగేందుకు పలు సూచనలు చేశారు. ఏ మండలం లో ఏయే జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందో యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలుకు కృషి చేస్తామని డిఆర్డిఏ పిడి కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ డిపిఎంలు డి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్, ఎస్. కుసుమ కుమారి, ఎం.శ్రీనివాస్ ప్రసాద్, బి.రామకృష్ణ, టి.మురళి కృష్ణ, ఏపీవో పెన్షన్ లు టి.బాలకోటయ్య,ఎఫ్.పి.ఓ ఏపిఎం యు.రవికుమార్, జెండర్ ఏపీఎంలు పి.శ్రీరామ్, నాగేంద్ర, స్త్రీనిధి మేనేజర్లు, జిల్లా సమైక్య అధ్యక్షులు పీ.అరుణ కుమారి, వైస్ ప్రెసిడెంట్ డి.ప్రవీణ, సెక్రటరీ ఓ.కమల, జాయింట్ సెక్రటరీ డి.ఆదిలక్ష్మి, మండల సమాఖ్య ప్రెసిడెంట్ లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ లు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - గణపవరం: బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సిడిపిఓ టి . లక్ష్మీ సరస్వతి అన్నారు. సోమవారం గణపవరం తహశీల్దార్ కార్యాల యంలో బాల్య వివాహాల నిరోధక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకుండా బాల్య వివాహాలు చేస్తే వరుడుకు ఏడు సంవత్సరాలు తల్లితండ్రులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని ఆమె అన్నారు. కొత్తగా మూడు న్యాయ చట్టాలు అమలు కానున్నాయని భారతీయ న్యాయ సాహిత్య 2023 మైనర్ బాలికలపై అత్యాచార చట్టం ఉద్యోగం చేసే మహిళల వేధింపులు చట్టం బాలికల వివాహం చట్టం 2006 సంవత్సరంలో కొన్ని చట్టాలు అమలు ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గణపవరం తహసిల్దార్ వై.రాంబాబు ఎంపీడీవో సూర్యనారాయణ ఎంఈఓ పి. శేషు, మండల అగ్రికల్చర్ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్, డిటి పోతురాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు టి. తులసి, సిహెచ్ దుర్గాభవాని, జి. చంద్రావతి, వీఆర్వోలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జలకళ

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 10వ తేదీన కృష్ణా డెల్టాకు పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి చెందిన 17 పంపుల ద్వారా వస్తున్న 6,500 క్యూసెక్కుల నీటిని దిగువకువిడుదల చేయటంతో భీమనది చానల్ నీరుతో నిండింది. దీనికి తోడు వర్షాలు కురుస్తుండటంతో పంట కాలవలకు మరింత నీరు చేరి జలకళగామారాయి. వీరంకి.సెక్షన్.పరిధిలోని పమిడిముక్కల, మొవ్వ, ఘంటసాల మండలాలను తాకుతూ జిలకర గండి వరకు జీలగలగండిదగ్గరటైలాండ్ ఏరియాకు చేరే నీరు తో సుమారు 23 వేల ఎకరాలలో వరి పైరు సాగు చేస్తారు. జూలై రెండవ వారంలో నీరు రావడంతో రైతులు ఉరుకుల పరుగులమీదవరి పనులకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అదే విధంగా వరి నారుమడులు సైతం మాటలకు సిద్ధంగా ఉండటంతో పొలాలు తడుపుకోవటంలో నిమగ్నమైనారు ఇదిలా ఉండగా అయ్యంకి, పెదనసగల్లు కాజ,అవురుపూడి, పాలంకిపాడు, భట్లపెనుమర్రు, మొవ్వ, నరసం పాలెం తదితర గ్రామాలలో" వెద" పద్ధతినసాగవుతున్న వరిపైరుకు కాలవనీరును సరఫరా చేసు కునేప్రయత్నానికి రైతులు సన్నద్ధమవుతున్నారు.

హిమాన్షు శుక్లాతో ఏపీయూడబ్ల్యూజే నాయకుల భేటీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా తో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వ బృందం సోమవారం భేటీ అయ్యింది. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్ అందచేసిన 15 అంశాల వినతిపత్రం లోని అన్ని అంశాల గురించి హిమాన్షు శుక్లా వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందరికీ అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు , ప్రమాద బీమా వంటి తక్షణ సమస్యలపై దృష్టి సారించాలని యూనియన్ నాయకులు కోరారు.సుమారు అరగంట సేపు అన్ని అంశాలపై వివరమైన చర్చ జరిగింది. భేటీలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్,ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి సోమసుందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ,యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు,విజయవాడ అర్బన్ శాఖ కార్యదర్శి దారం వేంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం

విశాలాంధ్ర- గన్నవరం: ప్రజల సమస్యల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం గన్నవరం మండలం గన్నవరం మండలం చిన్న అవుటుపల్లి గ్రామంలోని ఎస్ ఎం కళ్యాణ మండపం లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి గన్నవరం నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీలను నమోదు చేసేందుకు మండలాల వారీగా ప్రత్యేకంగా 18 కౌంటర్లను ఏర్పాటు చేశారు. అర్జీలు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం,బాపులపాడు,ఉంగటూరు మండలాల్లోని ప్రజల నుండి అనూహ్య స్పందనలభించిందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వస్తుంటారని వారి పట్ల తగినంత శ్రద్ధ చూపి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. అర్జీలలో ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, భూ సమస్యలు ఉంటున్నాయన్నారు. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నియోజక వర్గంలోని సమస్యలను పరిష్కరించేందు కోసం జిల్లా కలెక్టర్ తో కలిసి మీ కోసం కార్యక్రమం నిర్వహించామని, అనూహ్యంగా చాలామంది ప్రజలు తమ సమస్యలు తెలుపుకోవడానికి రావడం జరిగిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ వారి యూనిట్ను నెలకొల్పుటకు సంసిద్ధత వ్యక్తం చేశారని వచ్చే నెలలో మంత్రి లోకేష్ తో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే జీడిమెట్ల నుండి 30 మంది పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారు కూడా మల్లవల్లిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నార న్నారు. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. విమానాశ్రయానికి ఎదురుగా మల్టీ నేషనల్ కంపెనీలు రప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

నందిగామ విద్యార్థికి కేరళలో ఉచిత విద్య

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చావల సతీష్ కుమార్ కేరళలోని ప్రతిష్టాత్మకమైన సిరియన్ జాకో బైట్ పబ్లిక్ స్కూల్ తిరువల్ల నందు ఉచితం గా విద్యనభ్యసించుటకు సీటు సంపాదించాడు. 2024 మే 11న జాతీయస్థాయిలో జరిగిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సంపాదించాడు .రాజేష్ భారత ప్రభుత్వం చే 8వ తరగతిలో నిర్వహించబడిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఇంటర్ వరకు స్కాలర్షిప్ పొందుటకు ఎంపికయ్యాడు జకోబైట్ పబ్లిక్ స్కూల్ నందు ఇంటర్ వరకు ఉచితంగా విద్య నభ్యసించుటకు ఎంపిక కావడం పట్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ విద్యార్థిని అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఐ పోలవరం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, పాఠశాల భోజనం నాణ్యత పై విద్యార్థులను ప్రశ్నించిన ఎమ్మెల్యే బాగానే ఉంటుందని సమాధానం ఇచ్చిన విద్యార్థులు. అంతకుముందు మండలంలోని వివిధ హైస్కూల్‌లకు సంబంధించి పుస్తకాలు బ్యాగులతో కూడినకిట్లను ఎమ్మెల్యే విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగిరాజు సూరిబాబు రాజు, చెల్లి అశోక్, గుత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య గ్లోబల్ స్కూల్లో యూత్ స్కిల్స్ డే

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణం సూరంపాలెంలో ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఆవరణలో "యూత్ స్కిల్స్ డే "ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం భాగంగా విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. దేశంలోని యువత నైపుణ్యాల అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం వలన యువ జీవితంలో మరియు సమాజంలో గణనీయమైన మార్పు అభివృద్ధి చోటుచేసుకుంటుంది అని వక్తలు అభిప్రాయపడ్డారు. మన దేశం యొక్క విజయం ఎల్లప్పుడూ యువత విజయం పై ఆధారపడి ఉంటుందని మెంటార్ విజయలక్ష్మి తెలిపారు. హద్దులు దాటి కలలు కనే ధైర్యం - ఉన్న వారిదే భవిష్యత్తు అని బి సూర్య తేజ తెలిపారు. మన జాతీయ స్థాయి విజయాలు ప్రతి యువత యొక్క విజయాలతో వర్ధిల్లుతున్నాయి అని డైరెక్టర్ డాక్టర్ ఎన్ సుగుణ రెడ్డి తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైపుణ్యతను ప్రదర్శించడంలో విజ్ఞానం, ప్రగతికి సోపానాలుగా గుర్తించి అందులో మిన్నగా ఎదగాలని హితవు పలికారు. యువత-భవిష్యత్తు-పరిజ్ఞానం-విషయ విశ్లేషణ-మౌలిక పరిస్థితులు కూలంకుషంగా నేర్పరచు కోవాలని ప్రొఫెసర్ అక్షయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డి విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ విజయ భార్గవి, విభాగాధిపతి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మనోజ్‌ని సత్కరించిన పాస్టర్స్ ఫెలోషిప్

విశాలాంధ్ర - పెదపూడి : రామవరం నల్లమిల్లి సత్యవతి మూలా రెడ్డి కాలనీలో అనపర్తి మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు మనోజ్ రెడ్డిని సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలు నాన్న దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరసపల్లి నాగేశ్వరరావు, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

మంచినీటి బోరు ప్రారంభం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని కలవచర్ల గ్రామ శివారున గ్లోబల్ కొలబరేషన్ సమస్త (జీసిఐ) డైరెక్టర్ కరగని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మంచి నీటి బోరును ఏర్పాటు చేశారు. వాటర్ ట్యాంక్‌తో కలిపి సుమారుగా 80 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఈ నూతన బోరును ఆయన సోమవారం ప్రారంభించి స్థానిక ప్రజలకు అందజేశారు. మంచినీటిని చాలా విలువగా వాడుకోవాలని, గ్రామస్తుల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తనీటి బోరు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజాబాబు, లోకల్ ఫెసిలిటేటర్ జాన్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద టిడిపి నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో సోమవారం పేదలకు అన్నదానం చేశారు. గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన స్వర్గీయ నేదూరి రామకృష్ణ జ్ఞాపకార్థం ఆయన బంధువులు, మిత్ర బృందం అన్నా క్యాంటీన్‌కి సహాయం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 18 నెలల నుండి టిడిపి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ, మాజీ ఎంపిటిసి నేదూరి ఉపేంద్ర రావు, చిట్యాల అప్పారావు, నేదూరి త్రిమూర్తులు, నేదూరి మునసీబూ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కురుకూరు చౌదరి, తంగేళ్ల అప్పారావు, నక్క కృష్ణ, వెంకటేశులు, అద్దంకి రాంబాబు, శివయ్య, సత్తిబాబు, ఐవి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత విశేషాలపై నాటక ప్రదర్శన

విశాలాంధ్ర - రాజోలు : రాజోలులో ఆగస్ట్ 14వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత విశేషాలపై నాటక ప్రదర్శన జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా తెలిపారు. రాజోలు పట్టణంలో రాజోలు, మామిడికుదురు, మల్కీపురం, సఖినేటిపల్లి మండలాలకు చెందిన దళిత నాయకుల సమావేశం అయ్యాజీ వేమా ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో అయ్యాజీ వేమా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఆగస్ట్ 14వ తారీఖున రాజోలు మండలం శివకోటి కల్యాణ మండపంలో రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల సమైక్య ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాటక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ నాటక ప్రదర్శనకు మిత్రులందరూ తరలి రావాల్సిందిగా మానేపల్లి అయ్యాజీ వేమా పిలుపునిచ్చారు. త్వరలో నాటక ప్రదర్శన కార్యాచరణ కమిటీని రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, దండోరా నాయకులు, దళిత చైతన్య వేదిక నాయకులు, ఎస్సీ సంక్షేమ సంఘ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలసిన జనసేన సంయుక్త రాష్ట్ర కార్యదర్శి బాబి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జనసేన పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన పిడుగు హరిప్రసాద్‌ని సోమవరం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్(బాబీ) జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ కరణం సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అన్నవరం సత్యనారాయణ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

డిఎస్సీ ఉచిత కోచింగ్ : జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : డిఎస్సీకి హాజరయ్యే నిరుద్యోగులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీని నిర్వహిస్తున్న తరుణంలో నియోజకవర్గం నుండి డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కోచింగ్ ఇప్పిస్తామన్నారు. కోచింగ్ నిర్వహించేందుకు సోమవారం స్థలాలను పరిశీలించారు. జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అనువుగా ఉంటుందని, అలాగే భోజన వసతులు కల్పించేందుకు కాపు కళ్యాణ మండపం అనువుగా ఉంటుందని నిర్ధారించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా అక్కడ కోచింగ్ ఇచ్చే ఫ్యాకల్టీలనే తీసుకు వచ్చి ఇక్కడ ఇవ్వడం జరుగుతుందన్నారు. 17 నుండి ఈ ప్రక్రియ ప్రారంభించి రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఎంత మంది కోచింగ్ హాజరవుతారో అనేది నిర్ధారణ అయ్యాక ఆగష్టు 2 నుండి కోచింగ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించే విధంగా ఉత్తీర్ణత పొంది ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, రిటైర్డు ఉపాధ్యాయులు తొలేటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి

విశాలాంధ్ర - రావులపాలెం : జనసేన పార్టీ సభ్యత్వం నమోదులో కొత్తపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉండేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బందారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత నమోదు పై రావులపాలెంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజవర్గ ఇన్చార్జ్ బందారు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని పది రోజుల ఎవరిలో సభ్యత్వం నమోదు పూర్తి చేయాలని సభ్యత్వ నమోదు వాలంటీర్లను కోరారు. సభ్యత్వం నమోదులో అధిక శాతం వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, చేతివృత్తులు పని చేసుకున్న వారికి నమోదు చేయాలని ఆయన సూచించారు. ప్రతి వాలంటీర్ 200 సభ్యత్వాలు తక్కువ కాకుండా నమోదు చేయాలన్నారు. సభ్యత్వ నమోదులో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత సమయంలో టార్గెట్లను పూర్తి చేయాలని బందారు శ్రీనివాస్ కోరారు.

కష్టపడే కార్యకర్తకు ఎప్పుడు గుర్తింపు ఉంటుంది : పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బందారు శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రతీ కార్యకర్త, నాయకులు కష్టపడి పని చేశారని దీంతో రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మెజార్టీలతో విజయం సాధించిన సంగతి తెలిసిందేనని, అయితే ప్రస్తుతం నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేన పార్టీ నాయకులకు సముచిత స్థానం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడిన అందరికీ ఒకేసారి పదవులు రావడం కష్టమని అయితే దశలవారీగా వారి వారి స్థాయిలను బట్టి నామినేటెడ్ పదవులు లభిస్తాయని బందారు శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సలాది రామకృష్ణ, పల్లికొండ సుధీర్, దొంగ సుబ్బారావు, బొక్క ఆదినారాయణ, సలాది జయప్రకాశ్ నారాయణ, సూరపరెడ్డి సత్య, తోటస్వామి, కంఠంశెట్టి చంటి, కాకులపాటి సత్య, కొత్తపల్లి నగేష్, తమ్మన భాస్కర్ రావు, తోట వెంకటేశ్వర్లు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

డ్వాక్రా సీసీ రమేష్‌పై విచారణ

విశాలాంధ్ర - పెరవలి : తూర్పు గోదావరి జిల్లా పెర వలి మండలం ఖండ వల్లి క్లస్టర్‌కు చెందిన డ్వాక్రా యానిమీటర్ల ఫిర్యాదు మేరకు ఖండ వల్లి క్లస్టర్ సీసీ రమేష్‌పై ఆశాఖ అధికారులు సోమవారం పెరవలి మండల సమైక్య కార్యాలయం వద్ద విచారణ చేపట్టారు. డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలమేరకు ఉన్నతి ఏపిఎం త్రిమూర్తులు, జెండర్ ఏపిఎం నాగలక్ష్మి, ఏరియా కోఆర్డినేటర్ రాజాబాబులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ విచారణలో పెరవలి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆగర్తి స్వరూపా రాణి పాల్గొని ఫిర్యాదుదారుల సమస్యలను ఆలకించారు. వివరాల్లోకి వెళ్తే పెరవలి మండలం ఖండవల్లి క్లస్టర్లో డ్వాక్రా సిసిగా పనిచేస్తున్న రమేష్ డ్వాక్రా శ్రీనిధి ఉన్నతి రుణాల మంజూరు నిమిత్తం ఒక్కొక్క సభ్యురాలి నుండి 500 రూపాయలు వసూలు చేసి తనకు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నారని ఇవ్వకపోతే మీ ఉద్యోగాలు తీసేస్తాను అని బెదిరిస్తున్నారని, గ్రామసంఘాల సమావేశాలలో దూరుసుగా ప్రవర్తిస్తున్నారని, దయచేసి మమ్మల్ని సీసీ రమేష్ భారీ నుండి రక్షించండి అని ఖండవల్లి గ్రామానికి చెందిన డ్వాక్రా యానిమీటర్లు ఈనెల 4వ తేదీన డిఆర్డిఏ పిడి మూర్తికు వినతి పత్రం సమర్పించినట్లు యానిమీటర్ల సోమవారం విలేఖరులకు తెలిపారు. యానిమీటర్ల పిర్యాదు మేరకు రమేష్‌ను పెరవలి మండలం నుండి బదిలీ చేయడం జరిగింది. సిసి రమేష్ పై వచ్చిన పిర్యాదులపై విచారణ చేపట్టిన అధికారులను వివరణ కోరగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని మొత్తం 11 మంది యానిమీటర్లు పిర్యాదు చేయగా వారిని విడి విడి గా విచారణ చేసామన్నారు. ఈనివేదికను ఉన్నతదికారులకు అందచేస్తామని తెలిపారు... ఇటీవల కాలంలో పెరవలి మండలం డ్వాక్రా సమస్యలపై తరచూ వార్తల్లో ఎక్కడం పరిపాటిగా మారింది. అందుకు కారణం అధికారుల పర్యవేక్షణ లోపమో సిబ్బంది పనితీరు సరిగ్గా లేకపోవడమో ఉన్న తాధికారులు పరిశీలించి సక్రమంగా జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా ప్లాస్టిక్ సర్జన్ల దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక ఎపిఐఐసి కాలనీలో కాకినాడ ఐడిఎ, అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రపంచ ప్లాస్టిక్ సర్జన్ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భం గా రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా అద్దాల సత్యనారా యణ మాట్లాడుతూ" మన భారతదేశంలో జూలై 15న నేషనల్ డే ఆఫ్ ప్లాస్టిక్ మరియు రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ దినోత్సవాన్ని జరుపుకుంటారని, అంతర్జాతీయ ప్లాస్టిక్ సర్జరీ కమ్యూనిటీ అంతా ఒకే వేదికపైకి రావడానికి, ఒకే గొంతుతో మాట్లాడ టానికి, సాధారణ సమస్యలను పరిష్కరించేందుకు, అవగాహన పెంచే చర్యలకు స్ప్రింగ్‌బోర్డ్‌గా ఉండటానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు. ప్లాస్టిక్ సర్జన్ సృష్టికి ప్రతిసృష్టి చేయగల ప్రతిభావంతమైన వైద్య శాఖ అని అన్నారు. ప్లాస్టిక్ సర్జన్ డా సత్య సుధా రాజ్ కుమార్ మాట్లా డుతూ" మన శరీర ఆకృతి కాని ముఖము ఆకృతి కాని సరిగ్గా లేని చోట ప్లాస్టిక్ సర్జరీ ద్వారా మనకు కావలసిన విధంగా చేసుకోవచ్చని, అలాగే శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోయిన చోట లైపో సర్జరీ ద్వారా అందంగా చేసుకోవచ్చని, అలాగే కాలిన గాయాలు ద్వారా ఏర్పడిన మచ్చలను కూడా ఈ విధానం ద్వారా కనపడకుండా చేయవచ్చని అన్నారు. 2011లో, నేషనల్ ప్లాస్టిక్ సర్జరీ డే అనే కాన్సెప్ట్‌ను తొలిసారిగా అప్పటి అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ రాజా సభాపతి పరిచయం చేశారని, "ప్లాస్టిక్ సర్జరీ భారతదేశం నుండి ఉద్భవించింది. సుశ్రుతను ప్లాస్టిక్ సర్జరీ వ్యవస్థాపకులుగా మనమందరం గుర్తుచేసుకోవాలనిఅన్నారు. ఇప్పుడు మనం భారతదేశం నుండి ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవాన్ని రూపొందించినందుకు గర్వపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రెడ్నం రాజా మహిళలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రోగికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - కరప : కరప మండలం కూరాడ గ్రామానికి చెందిన వెలుగుబంట్ల శ్రీనివాస్ పెరాలసిస్ రావడంతో సంపాదనలేక కుటుంబం రోడ్డుపై పడింది. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వెలుగుబంట్ల శ్రీనివాస్ మంచంపై పడడంతో కుటుంబాన్ని పోషించే స్తోమత లేక ఆర్థికంగా చితికి పోయి ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పలువురు పోస్టింగ్లు పెట్టడంతో కరప గ్రామానికి చెందిన నక్క వెంకట రమణారావు మానవత్వంతో 25వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు ప్రతి నెల పెన్షన్ రూపంలో కొంత మొత్తాన్ని అందిస్తానని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. సోమవారం బాధితుని వద్దకు వెళ్లి నక్కవెంకట రమణారావు అనే బాబ్జి కోరాడ గ్రామ పెద్దలతో కలిసి ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. వెలుగుబంట్ల శ్రీనివాసరావు బాబ్జి సహాయ సహకారాలకు రుణపడి ఉంటామని తెలిపారు.

తల్లితండ్రులు దైవసమానులు : డా చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలాగే పెంకె గోవిందరాజు అధ్యక్షతన క్లబ్ సభ్యులు దంగేటి సత్తిబాబు తండ్రి దంగేటి చిన్న సత్తిరాజు 7వ వర్ధంతి సందర్భంగా తూరంగి జనావళి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ అలై డాక్టర్ సప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానం అని తల్లిదండ్రులను మనం గౌరవంగా చూసినప్పుడే మన జన్మకు సార్ధకత ఏర్పడుతుందని ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధాశ్రమాల్లో, అనాథాశ్రమాల్లో చేర్పిస్తున్నవారు వారి చివరి రోజుల్లో కూడా అటువంటి జీవితమే గడపాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు దంగేటి సత్తిబాబు వారి తండ్రి వర్ధంతి సందర్భంగా ఈ వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం వృద్ధులకు అతిదుల చేతుల మీదుగా భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఎస్ అలై కిరణ్ కుమార్, అలై పెంకె శివకుమార్, దంగేటి సాయికుమార్, గుబ్బల శ్రీధర్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పేదవారికి భరోసా జనసేన సభ్యత్వం

విశాలాంధ్ర - గండేపల్లి : నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసైనికులు ఉద్దేశించి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జన సైనికులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఇది కేవలం సభ్యత్వం నమోదు మాత్రమే కాదని ఒక పేద వాని కుటుంబాన్ని ఆదుకునే భరోసా కార్యక్రమం అన్నారు. 500 రూపాయలు మనము సభ్యత్వ నమోదు ఇస్తే దానికి పవన్ కళ్యాణ్ 1500 జోడించి ఒక వ్యక్తికి రు.2,000 సభ్యత్వం ఇన్సూరెన్స్ కట్టడం జరుగుతుందన్నారు. దురదృష్టవశాత్తు ఆ వ్యక్తికి ఏదైనా జరగరానిది జరిగితే..ఈసభ్యత్వం ద్వారా ఆ కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - ఏలేశ్వరం : వాతావరణ కాలుష్యము వలన ప్రజలు అనేక వ్యాధులకు గురౌతున్నారని, పర్యావరణంను కాపాడుకొని కాలుష్యము నుండి మన పట్టణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పట్టణ ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏదో చేస్తాదని చూడకుండా మనవంతు మనం ఈ కాలుష్యము నుండి మన నగరాన్ని కాపాడుకుందామని, నగరంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం, చెట్లు నరకడం వలన పట్టణ కాలుష్యము అధికమవుతుందని అన్నారు. దీని వలన ప్రజలు అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసు కుని వెళ్లి పట్టణ అభివృద్ధి కొరకు ఆసక్తి కలిగిన స్వచ్ఛంద సంస్థలు, ఫౌరులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులను అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక కోసం ఒక రోజు సమావేశం అవుదామని అన్నారు.

వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు
33రోజులకు రూ.1.23 కోట్లు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా కొలిచే ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం హుండి ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 33 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుంచి రూ.86,25,835/-లు, అన్న ప్రసాద హుండీల నుంచి రూ.37,04,021/- వెరసి మొత్తం రూ.1,23,29,856/- వచ్చిందని దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి బి కిషోర్ కుమార్ తెలిపారు. హుండీల్లో పలు దేశాల విదేశీ కరెన్సీ కూడా వచ్చిందని తెలిపారు. 21 గ్రాముల బంగారం, కేజీ వెండి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీ 33 రోజులకు రూ.2,96, 819లు వచ్చినట్టు మరియు పలు దేశాల విదేశీ కరెన్సీ వచ్చినది తెలిపారు. నాగ మల్లేశ్వర రావు, డీఈవో అసిస్టెంట్ కమీషనర్ కోనసీమ జిల్లా పివివి కామేశ్వర రావు, కార్యనిర్వహణాధికారి గ్రేడ్ 3 గ్రూప్ దేవాలయములు, మండపేట, వాడపల్లి సర్పంచ్, బాబూరావు, లోల్ల సర్పంచ్, కె జగన్నాథం, కరుటూరి నరసింహారావు, అర్చకులు, గ్రామస్థులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా కేశన శంకరరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజానగరం : బీసీ సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి కేశన శంకరరావు అని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి (మల్లిబాబు) అన్నారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు వంకా మల్లిబాబు ఆధ్వర్యంలో సోమవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేకు కోసి అందరికీ పంచారు. అనంతరం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆసుపత్రికి రోజువారీ వచ్చే రోగులు,వారి బంధువులు పెద్ద సంఖ్యలో భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వంక మల్లిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులగణన చేయాలని పట్టుబట్టిన వ్యక్తి కేశన అని గుర్తు చేశారు. బీసీలకు అండగా నిలిచే నాయకుడుగా, సాటివారికి సహాయం చేసేందు ఎప్పుడు ప్రథమ స్థానంలో ఉంటారన్నారు. కేశన శంకరరావు ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. 20 ఏళ్లుగా గౌడ,శెట్టి బలిజ,ఈడిగ యాత,శ్రీశయన సంఘాలు అధ్యక్షుడిగా పెద ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బోజన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాజానగరం నియోజకవర్గం అధ్యక్షులు దూది కాంతారావు, రాజానగరం,కోరుకొండ మండలాల అధ్యక్షులు సూరంపూడి శ్రీనివాస్, దాడి శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్, వంకా సురేంద్ర కుమార్,నక్కా గోవింద రాజు, నీలపాల పండు,వంకా గణేష్,అంకం చరణ్ మౌళి,యాగన లక్ష్మణ్ పాల్గొన్నారు.

నీట మునిగిన వరి పంట

విశాలాంధ్ర - గోపాలపురం : కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వివిధ దశలలో ఉన్న వరి పంట కొన్ని ప్రాంతాల్లో నీట మునిగినట్లు మండల వ్యవసాయ అధికారి బి. రాజరావు తెలిపారు. ఈ పంటలపై రైతులు తీసుకోవాల్సిన చర్యలను గూర్చి విలేకరులతో మాట్లాడుతూ సార్వా నారు మడి దశలో ఉన్న వరి పంట, విత్తనం చల్లిన 2 - 3 రోజుల వయసులో ఉన్నప్పుడు, మూడు రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. ఈ దశలో వీలైనంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసివేయడం వల్ల విత్తనం కోర గాలిపోసుకొని ఎటువంటి నష్టం జరగదు. అలా కాక నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బతింటే తిరిగి విత్తనం చల్లుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారుమడి 5 రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి నారు నీట మునిగిన 5 రోజుల లోపు, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలాచేయాలి. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తరువాత, 5సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా, ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వలన కొత్తఆకు వచ్చి ఊద్పులకు అందుతుంది. అంతేకాక అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ళ బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కు కున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమమందు గానీ కలిపి పిచికారి చేయాలి.పంట ఊడ్చిన వెంటనే మరియు పిలక దశలో ముంపుకు గురైనట్లైతే, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తరువాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా ం 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. మొక్క కోలుకున్న తరువాత కుళ్ళు తెగుళ్ళు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి : పీడీఎస్‌యూ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కే సతీష్, కన్వీనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వసతి గృహాలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర వసతి గృహాలకు 8 నెలల బిల్లులు సుమారు 120 కోట్లు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. వసతి గృహాల్లో వార్డెన్లకు వచ్చిన జీతాలతో విద్యార్థులకు భోజనం, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. నూతన ప్రభుత్వం కాలయాపన చేయకుండా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి సంక్షేమ, గురుకుల పాఠశాల పిల్లలకు కస్మోటిక్ చార్జీలు, పుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు వెంటనే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

డా వాసిరెడ్డి ఏసుదాసు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు జన్మదిన వేడుకలు కాకినాడలో అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వద్ద 500 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొన్నారు. అనంతరం కాకినాడ రూరల్ జీఎఫ్‌సిఎల్ రోడ్‌లో ఉన్న వాసిరెడ్డి కార్యాలయంలో ఈ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, టిడిపి నాయకులు నులకుర్తి వెంకటేశ్వర్లు, పేరాబత్తుల రాజశేఖర్, డా చప్పిడి వెంకటేశ్వర రావు, సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్‌వి మూర్తి రాజు, సివైఎఫ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పెయ్యల నాని బాబు, వల్లూరి నానాజీ, పండూరు మాజీ సర్పంచ్ బావిశెట్టి ప్రసాద్, సూర్యపేట సర్పంచ్ యజ్జల బాబ్జి, మాజీ జడ్పిటిసి కాకరపల్లి చలపతి, రామదేవు సీతయ్యదొర, సిద్ది నూకరాజు, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు భీమాబత్తుల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుంటముక్కల విష్ణు చక్రం, పేరాబత్తుల లోవరాజు, సర్పవరం సొసైటీ మాజీ అధ్యక్షులు కొల్లుబోయిన సూరిబాబు, జిల్లా వ్యాప్తంగా కాపు జేఏసీ పెద్దలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు వచ్చి సర్వమత ప్రార్థనలు చేశారు.

అఖిలాంధ్ర సాదు పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి కరుటూరి ఫంక్షన్ హాల్ నందు అఖిలాంధ్ర సాదు పరిషత్ సమావేశంలో నిర్వహించినారు ఈ సందర్భంగా అధ్యక్షులు పూజ్య శ్రీశ్రీశ్రీ మాత పరవిద్య నందగిరి స్వామిని, ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీశ్వర నందగిరి స్వాములవారు మరియు శ్రీశ్రీశ్రీ గీత ప్రచార నందగిరి స్వాములవారు, పూజ్య శ్రీ శ్రీ శ్రీ కృష్ణానంద బ్రహ్మచారి బృందం మాట్లాడుతూ దేవరపల్లి కరుటూరి ఫంక్షన్ హాల్ లో 2025 జనవరి 18, 19, 20, 21 నాలుగు రోజులు పాటు 60వ మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలియజేసినారు మరియు భారతదేశం నలుమూలల నుండి సుమారు 300 మంది సాధువులు పాల్గొంటారని మరియు పలువురు పీఠాధిపతులు, సన్యాసులు పాల్గొంటారని తెలియజేసినారు శోభాయాత్ర మరియు నాలుగు రోజులు మహా సభలో నిర్వహిస్తున్నాము అని తెలియజేసినారు ఈ సందర్భంగా అక్కడకు హాజరైన భక్తులకు సత్సంగం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో బలుసు సత్యనారాయణ, ఆచంట వెంకటేశ్వరరావు, గద్దె మునేశ్వ రావు దంపతులు ,కరుటూరి శరత్ బాబు, కరుటూరి శ్రీనివాసరావు, సుంకువల్లి వెంకట రామారావు, ముళ్ళపూడి గంగాధర్ రావు, నాలం సూరిబాబు, అల్లూరి సోమేశ్వర రావు బుల్లి రాణి దంపతులు, పుసులూరి శ్రీహరి పరిపూర్ణ దంపతులు, అల్లూరి రామ్మోహన్ రావు శ్రీ పద్మిని క్రాంతి దంపతులు, పసుమర్తి భీమేశ్వరరావు వరలక్ష్మి దంపతులు, అల్లూరి వేణు తదితరులు భక్తబృందం పాల్గొన్నారు.